ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

# " దివ్యాంగ స్త్రీల కథలో సమస్యలు - పరిశీలన"

**పుష్పాల రూపులు**
పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ,ఆంధ్ర విశ్వకళాపరిషత్,
విశాఖపట్నం

Received: 16/05/2026
Article Accepted: 02/06/2026
Published Online: 04/06/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.1.144

**సారాంశం :**
ఈ పరిశోధనా పత్రం దివ్యాంగుల పట్ల, ముఖ్యంగా దివ్యాంగ స్త్రీల పట్ల సమాజంలో నెలకొన్న నిరాదరణ, వివక్ష, మరియు హింసాత్మక పరిస్థితులను కథాసాహిత్య దృక్పథంలో విశ్లేషిస్తుంది. దివ్యాంగత్వం పుట్టుకతో గానీ, ప్రమాదాల వల్ల గానీ సంభవించినప్పటికీ, ఆ వ్యక్తులు జీవితాంతం సామాజిక, ఆర్థిక, మానసిక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా దివ్యాంగ స్త్రీలు లింగపరమైన అసమానతలతో పాటు వైకల్యానికి సంబంధించిన అదనపు సమస్యలను కూడా భరిస్తున్నారు.
ఈ పత్రంలో డా. జరుపుల రమేష్ రచించిన "కూలిన బ్రతుకులు" మరియు శివలెంక నాగ ఉదయలక్ష్మి రచించిన "మనిషిలో మనిషి" కథలను కేంద్రంగా తీసుకొని, దివ్యాంగ స్త్రీల జీవితాల్లోని దౌర్జన్యం, అవమానం, కుటుంబ విభజన, లైంగిక దోపిడీ, మరియు సామాజిక నిర్లక్ష్యం వంటి అంశాలను విశ్లేషించబడింది. ఈ కథలు సమాజంలోని మానవత్వ లోపాన్ని, పేదరికం మరియు అజ్ఞానం వల్ల పెరిగే సమస్యలను స్పష్టంగా ప్రతిబింబిస్తాయి.
అంతేకాకుండా, ఆధునిక సమాజంలో మారుతున్న ఆలోచనా ధోరణులు, విద్యా అవగాహన, మరియు హక్కులపై చర్చలు దివ్యాంగుల జీవితాల్లో కొంత మార్పును తీసుకొస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో వారు ఇంకా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ అధ్యయనం నిర్ధారిస్తుంది. సమాజం, ప్రభుత్వం, కుటుంబం కలిసి బాధ్యతగా వ్యవహరించినప్పుడే దివ్యాంగుల సమస్యలకు సముచిత పరిష్కారాలు లభించగలవని ఈ పత్రం సూచిస్తుంది.

**కీవర్డ్స్:**దివ్యాంగ స్త్రీలు,సామాజిక నిరాదరణ,కథాసాహిత్య విశ్లేషణ,లింగ అసమానతలు,మానవ హక్కులు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

## 1.పరిచయం

విధివసశాత్తు వైకల్యం అనేది సంభవిస్తుంది. అది పుట్టుకతో వచ్చినా, అర్థాంతర ప్రమాదాల వల్ల కలిగినా జీవితాంతం అవిటితనం అంటిపెట్టుకొని ఉంటుంది. కొన్ని వైఖల్యాలను సాంకేతిక పరికరాలతో కొంత అధిగమించినా ఏ అవకాశం లేక అలాగే వికలాంగులుగా కొనసాగే వారే అధికం. అందులోనూ స్త్రీ దివ్యాంగురాలైతే ఆమె కొన్ని ప్రత్యేక కష్టాలను అనుభవించాల్సి వస్తుంది. అదే ఆమెకి ఏదో చెడులు చేసే ఉద్దేశ్యాలతో ఉండటం గమనార్హం. అంటే ఉన్న సమస్యలకు తోడు మరికొన్ని బాధలు వచ్చి పడతాయి. అవి కుటుంబ సమాజం వ్యక్తి ఫలాలుగా ఏదేని కారణాలతో ఉండవచ్చు. అసలే పురుషాధిక్య స్వార్థపర్వతం మానవతాలేములు అలుముకున్న కాలంలో సాధారణ స్త్రీలకు వెతలు తప్పనివి. ఇక దివ్యాంగు స్త్రీలకు ఎదురయ్యే సమస్యలు, దౌర్జన్యాలు ఒక్కసారి వారి ప్రాణాలకు ముప్పు తేవచ్చు. ఇలాంటి వారికి అండ, ఆసరా లేకపోవడం తమకు జరుగుతున్న అన్యాయాలును ఎదిరించలేని శారీరక, మానసిక దుర్బలత వల్ల మరింత తీవ్రతరంగా జరుగుతుంటాయి. అవి ఎలాంటి ఉద్దేశాలతో ఉంటాయో తెలిపే కథవస్తువులు ఈ పరిశోధన పత్రంలో వివరించాను.

## 2. దివ్యాంగ స్త్రీల కథలు సమస్యలు :

### 2.1 కూలిన బ్రతుకులు:

ఈ కథను డాక్టర్ జరుపుల రమేష్ రాశారు.ఇది డాక్టర్ నాగరాజు అసిలేటి ప్రధాన సంపాదకత్వంలో వెలువడిన నేను సైతం కథా సంకలనంలో ప్రచురితమైంది. ఇది దివ్యాంగుల కథలకు సంబంధించిన కథాసంకలనం.

**కథా సంగ్రహం:**

లంబాడ తండాలోని బధిరి యువతి జామ్రీకి 12 ఏళ్ళకే భోజ్యతో పెళ్లి జరుగుతుందు. వారికి నలుగురు పిల్లలు పుడతారు తాగి తాగి భోజ్య చనిపోతాడు. ఇద్దరి కూతుళ్లుకు పెళ్లి అయిపోతుంది. గనుక కొడుకులిద్దరితో ఆ తల్లి ఎలాగో బతుకునెట్టుకొచ్చేది. చిన్న కొడుకు నానికి గుండె జబ్బు అని తేలుతుంది. హైదరాబాద్ వెళ్తుంది. కూలీ చేసుకుని ఆమెపై సాంబయ్య అనే డబ్బున్న దుకాణదారు కన్ను పడుతుంది. అతడు ఇల్లు కట్టిస్తుండడంతో అక్కడ జామ్రీకి కూలీపని కల్పిస్తాడు. ఆమెకు సాయం చేస్తానని అంటాడు. ఓ రోజు వైద్యుడు ఇంటికి వస్తున్నాడని వచ్చి మాట్లాడమనడంతో ఆమె అతడి ఇంటికి వెళ్తుంది. మత్తుమందు కలిపిన నీరుచ్చిన సాంబయ్య ఆమెను అనుభవిస్తాడు. మాత్రలు మత్తులోనే కూలి పని చేస్తూనే భవనం పై నుండి కాలు జారిపడి ఆమె వెన్ను

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

మెదడు దెబ్బతింటాయి. ఎవరో అనాధ రోడ్డు ప్రమాదంలో పడిందని ప్రభుత్వాసుపత్రిలో జామీని చేర్చిన సాంబయ్య చేయి దులుపుకుంటాడు. ఇక్కడ తల్లి, అక్కడ తండాలో కొడుకు శాశ్వత నిద్రలోకి జారుకుంటారు.

**విశ్లేషణ:**

ఈ కథ దివ్యాంగ కూలి స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రస్తావించింది. వికలాంగుల సమస్యల భాగంగా పేదకూలి బతుకులు ఎలా తెల్లారిపోతున్నాయో కళ్ళకు కట్టారు. పేదరికం, నిరక్షరాస్యత, అసహాయతలు తోడై సతమతమైతే ఆ ఇంటి ఆడదాని వేదన ఓ కన్నీటి సాగరం. ఏమీ తెలియక కాయకష్టం చేసుకునే బడుగులు పట్టణానికి పనికై వెళ్తే దుష్ట మగ కళ్ళన్నీ ఆడవారి పైన పడతాయి. అమాయకంగా నమ్మితే మానప్రాణాలు దోచే కామాంధులు మంచి అనే ముసుగు వెనుక చుట్టూ దాగున్నారు. నమ్మితే నట్టేట ముంచుతారు. బడుగు జాతులు వారు నిరుపేదలు, భర్తలేని ఒంటరి స్త్రీలు, బాధ్యతలతో సతమాతమాతూ పొట్టకూటికి కూలికి వెళ్లే వికలాంగ మహిళల సమస్యతో ఈ కథ సాగింది. కథలోని జామీకి చెవులు వినిపించవు. తన చుట్టూ వారి చూపులు తప్ప మాటలు ఆమెని తాకలేవు. ఆడది గడప దాటితే ఎదురయ్యే కష్టాలు అన్నీ ఇన్ని కావు అందులోనూ ఆమె రూపాయి లేనిదైన దీనురాలైతే ఆమె బ్రతుకు ఏ గట్టుకు చేరుతుందో తెలియని కన్నీటి సంలుద్రాలు ఈదాలి. బడుగు జాతుల కట్టుబాట్లు చిన్నవయసులోనే పెళ్లి, పిల్లలు అంటూ హడావిడి చేస్తాయి. పేద తల్లిదండ్రులు ఆడ కూతుర్ని ఓ అయ్య చేతుల్లో పెట్టి తమ గుండెల మీద బరువును దించుకుంటారు. పేదరికానికి తోడు అధిక సంతానం, కుటుంబ పెద్ద తాగుడు అలవాట్లు, ఇక ఆ స్త్రీ 30 ఏళ్లకే విధవరాలు కాక తప్పదు. కుటుంబానికి మగవాడు అందలేకుండా ఆడది కూలికి, నాలికి వెళ్లాల్సిందే. ఆమెకి వైకల్యం ఉన్న బిడ్డల ఆకలికి ఆమె రెక్కలు ఆడించక తప్పదు. ఇక ఆడదానికి అందమే శాపం అయితే ఆమెపై వాలే చూపులు నేచ దృష్టితో ఉంటాయి. ఆడపిల్లల పెళ్లిళ్ళు, బిడ్డ అనారోగ్యాలు వెరసి, జామీల బతుకు బుక్కు పాలైంది. ఎందుకు బతకాలి ఆ దేవుడుని అడగాలా అనుకోవాల్సిందే. ఆ కూలి బతుకు చిత్రాన్ని వంచనకు గురైన కటిక దరిద్రాన్ని కథగా ముందుంచారు.

ఆకలి కేకలు, అవసరాలు తీర్చుకోవాలనే నిరుపేద బాధ కూలికై వెతుకులాటలుగా మారుతాయి. వికలాంగురాలు,దీనురాలు అని కూడా చూడక వంచించే పురుష ప్రపంచానికి సాంబయ్య ప్రతీక. ఇక అడ్డ మీద మేస్త్రీలకు పడుచు పోరులే గవాల్నే అంటూ చేసిన ప్రస్తావనలో ఆడ కూలీలు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

ఎదుర్కోవలసినవి ఎన్నెన్నో ఉంటాయన్న ఓ సమాధానం వెతుక్కోవచ్చు. లంబాడి తండాల వంటి చోట్ల పెద్దలు కులాచారాలకే తప్ప కూలి బతుకు కష్టాలను పట్టించుకోరు ఎలక్షన్లు వస్తున్నాయి.... ఓట్లు... ఈసారి మాకు వేసి మీ తలరాతలు మార్చుకోండి అని ప్రచారాలకు ప్రజలు బాగు పట్టరు. దేవుడిని సాంబయ్యను నమ్మితే అవసరాలు తీర్చుకొని అనాధ శవాలుగా మారుస్తూ ఆడవారిని పిక్కు తింటున్నారు. సామాజికంగా, ఆర్థికంగా బలహీనులైన ఆబలలపై జరిగే దుర్మార్గాలు ఎన్నో ఉన్నాయి. అందులోనూ ఆమె వికలాంగురాలు అయితే స్త్రీ దేహాన్ని తప్ప ఆమెలోని అమ్మ పడే ఆర్తిని, ఆవేదనని దుష్ట మాకు బుద్ధులు చూడవు. అవసరాలును తీర్చుకునే తోడేళ్లు మనిషి రూపంలో నక్కి ఉంటాయి. చెవులు వినిపించని జామ్రీ హృదయగోడుని ఎవరి పని వారిదన్నట్లు ఉండే సమాజానికి వినిపించదు. ఆకలి కేకలు, మోసరోధనలు, చావుబాజాలు దిక్కులేని స్త్రీల అనాధ శవాలది. పురుషాధిక్య సమాజంలో ఆడ బడుగు వికలాంగ స్త్రీల చావులు హత్యలు వంటివి. కానీ డబ్బున్న హంతకులు సాంబయ్యలా దర్జాగా తప్పు చేయని మహానుభావుడులా ఊరేగితుంటారు.

సామాజికంగా చిన్నచూపుని పేదరికం ఎదుర్కొనే వికలాంగ స్త్రీల గురించి ఎవరు పట్టించుకోవడం లేదు. పనిచేసే చోట చెవులు వినిపించని జామ్రీ తోటి కూలీల ప్రమాద హెచ్చరికలు చేసినా వినిపించక జారిపడింది. యాజమాన్యాలు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ఆమెనే కాక ఆమె కుటుంబం బలయ్యేల కారణమైంది. అప్రమత్తతలు పాటించకపోవడంతో పాటు ప్రమాదం పాలైన జామ్రికి వైద్యాన్ని అందించలేదు. వినికిడి లోపం ఉన్న ఆమెతో ఎవరూ మాట్లాడి నిజాలు చెప్పించలేరన్న నిందితులు మా దుర్మార్గం అటువంటివి. పేదవారి మానానికి ప్రాణానికి విలువ లేని వ్యవస్థ వారి వైకల్యాలను అడ్డం పెట్టుకుంటోంది. అలాంటి అభాగ్యుల తరుపు పోరాడే వారు ఉండకపోవడం నిందితులుకు కలిసి వచ్చే అంశం. తమ జీవన పోరాటాన్ని సాగించలేక చతికిల పడే వికలాంగుల చట్టాల అవగాహన లేనివారు అవడంతో అన్యాయాలకు గురవుతున్నారు. పేదరికలను తరమలేని ప్రభుత్వాలు పనిని కల్పించలేని ప్రణాళికలు తగిన వేతనాలు ఇవ్వక, శ్రమను దోచే యాజమాన్యాలు తప్పు చేసి తప్పించుకుని డబ్బున్న వారు దిక్కులేని వికలాంగులు వెరిసి ఇది ఒక వ్యవస్థ. ఎక్కడ అన్యాయం అయిపోతుంది బడుగులు. సామాజికంగా అట్టడుగునే ఉంటూ అవకాశాలకు దూరమవుతున్నారు. అక్షర జ్ఞానం లేక కూలీలుగా అంగవైకల్యంతో కూడా కష్టపడుతున్నారు. వారి పట్ల మానవత చూపని మృగాలకు ఆహారమైపోతున్నారు. సాంబయ్య వంటి

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

అవకాశవాదులున్న ప్రపంచంలో జామ్రి వంటి కల్లాకపటం లేని కష్టజీవులు బలైపోతున్నారు.

సమాజంలోని కొన్ని అసమానతలు కొందరు కష్టాలకు కారణాలు. ఇక సాధారణ వ్యక్తుల నుండి వికలాంగులను వేరుచేసి చూస్తున్నది అటువంటి ఏర్పాటు వాదులే. మృగత్వం పెరిగి నైతిక విలువలు నశించి వైకల్యం ఉన్నవారిపై కామ వాంఛలు తీసుకునే పసుప్రాయులండటం కలవర పెట్టే విషయం. ఎవరికీ చెప్పుకోలేరని, ఎవరి అండ లేనివారిని, బెదిరిస్తే బెదిరిపోగలరని, ఇలాంటి అమానీయులకు తెగబడుతున్నారు. ఇటువంటి ఘటనలు రోజు ఏదో ఒక మూల జరుగుతూనే ఉన్నాయి. వాటిని పట్టించుకునే తీరిక, బాధ్యత ప్రభుత్వాలకు లేవు. తమదాకా వస్తే అప్పుడు చూసుకోవచ్చునని నిర్లక్ష్య ధోరణి వాటిది. ఇక దీనమైన నిరుపేదలకు జరిగే ఈ తరహా అన్యాయాలు పట్ల కొన్ని సంస్థలైనా పోరాడాలి. అన్ని బాగుంటే ఎవరి పోరు వారు చేసుకోగలరు. కానీ రెక్కాడితే, డొక్కాడని వికలాంగులు పట్లనైనా ఆలోచించి అండగా నిలిచేవారు ఉండాలి. అప్పుడే జామ్రీ వంటివారు ఆత్మలైనా శాంతిస్తాయి. వైకల్యం లేని వ్యక్తులకంటే వికలాంగులు 1.5 రేట్లు ఎక్కువ హింసను ఎదుర్కొంటారు. భాగస్వాములు, కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పరిచయస్థులు వంటి వైకల్యాలున్న వ్యక్తికి తెలిసిన వ్యక్తులు."

ఇటువంటి పరిస్థితుల్లో దివ్యాంగుల రక్షణ గురించి ఆలోచించినప్పుడే ఇంటా, బయటా వారి సమస్యలకు పరిష్కారాలు దొరకగలవు. అలాంటి చొరవలు చూపాలని అరిచేత ఉద్దేశ్యమే అంగవికల స్త్రీల సమస్యల గురించి చర్చింపజేసిందని గ్రహించాలి.

**2.2 మనిషిలో మనిషి:**

ఈ కథను శివలెంక నాగ ఉదయలక్ష్మి రాశారు. ఇది డాక్టర్ నాగరాజు అసలేటి ప్రధాన సంపాదికత్వంలో వెలువడిన మేము సైతం కదా సంకలనంలో ప్రచురితమైంది. ఇది దివ్యాంగుల కథలకు సంబంధించిన కథ సంకలనం.

**కథా సంగ్రహం:**

ఆనంద్ విహారి బాల్యం నుండి స్నేహితులు. ఆనంద్ కి జాహ్నవితో పెళ్లి అవుతుంది. జాహ్నవి మిత్రురాలైన స్వప్నని విహారి ఇష్టపడతాడు. స్వప్నకి చిన్నతనంలో సోకిన పోలియో వల్ల కాలు చచ్చుబడి ఉండేవి. స్వప్న విహారిల పెళ్లి జరుగుతుంది. పెళ్లైన మూడు సంవత్సరాల తర్వాత విహారి స్వప్నని పెళ్లాడటం పట్ల అసంతృప్తితో ఉంటాడు. ఒకరోజు వైకల్యాన్ని ఎత్తి చూపిన విహారితో స్వప్న

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

గొడవపడి వెళ్ళిపోతుంది. అప్పటికే గర్భంతో ఉన్న స్వప్న మౌనిక కూతుర్ని కంటుంది. నందిని అనే స్నేహితురాలతో అమెరికా వెళ్లి సహజీవనం చేసిన విహారి ఆమెతోనే విడిపోయి ఇండియాకి తిరిగి వచ్చేస్తాడు. 15 సంవత్సరాల అనంతరం విహారి, ఆనంద్లు రైల్లో కలుసుకుంటారు. స్వప్నపట్ల విహారి పశ్చాత్తాపం చెందుతాడు. ఆనంద్ విహారిని తనతోపాటు స్వప్న ఇంటికి తీసుకువెళ్తాడు. డాక్టర్ చదవాలన్న ధ్యేయంతో కూతుర్ని చూసి విహారి మురిసిపోతాడు స్వప్న విహారీలు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు.

**విశ్లేషణ:**

వికలాంగ స్త్రీ సమస్యల్లో భాగంగా ఆమె కుటుంబిక జీవిత సుడిగుండాల్ని ఈ కథ స్పృశించింది. నవీన కాలంలో వైకల్యాలను అధిగమించే చదువు, ఉద్యోగాలతో తమ కాళ్లపై నిలబడే తీరు స్పష్టంగా కనిపిస్తుంది. అయినవారో ఆదుకునేవారురో అందించే సహాయ సహకారాలతో తమను నిరూపించుకునే అవకాశాలతో ముందుకు వెళుతున్న వారున్నారు. కానీ వైవాహిక బంధాల్లో ఆమె అవమానించబడితే తోడును కోల్పోయి, బిడ్డతో ఒంటరి జీవిత సమస్యలు ఆమెను చుట్టు ముడతాయి. అలాగే ఆదర్శాలు వల్లించే వైకల్యం ఉన్న వారిని పెళ్లి చేసుకొని జతగా నడిచేవారు ముందు ఒక మాట. తర్వాత ఒక మాట అన్నట్లు వ్యవహరిస్తే ఆ దాంపత్యం కౌటుంబిక జీవితాలు తలకిందులఅవుతాయి. ఇలాంటి భర్త లభించే భార్య అయినా, ఇలాంటి భార్య లభించే భర్త అయినా కొన్ని కష్టాలు పడాల్సి వస్తుంది. వాటిని అధిగమించే సంయమనం విచక్షణలు లోపిస్తే ఇటు ఆ భార్య భర్తలు, పిల్లలు కుటుంబాల వారి స్నేహితులు, సన్నిహితులు కూడా కొన్ని ఆటపోట్లుకు గురవుతారు. అవన్నీ ఆ ఒంటరి బతుకు పై ఒత్తిడలను, వేదనలను పెంచగలరు. వైకల్యం ఉన్న స్వప్న ఇలాంటి సమస్యలను ఈదాల్సి వచ్చిందో వివరించడంలో సూక్ష్మ పరిశీలన ఉంది.

ఆధునిక సమాజం ఎంతోకొంత మార్పులను ఆలోచనా ధోరణిలో తెచ్చింది. అందులో భాగంగా వైకల్యం కుటుంబ జీవితాలకు అడ్డు కాదనే భావనలు ఆదర్శ వివాహాలకు దారి తీయడం ఆనందదాయకం. కానీ భర్తల ఒక పురుషాహంకారం పెత్తనానికి దోహదం చేస్తానో. ఆదర్శం ఆచరణలోకి వచ్చి తన నిర్ణయాన్ని సమీక్షించుకుంటూ వికలాంగురాలు అయిన భార్యని గాయపరిస్తే అక్కడ ఆమెకు సరికొత్త సమస్యలు పుట్టుకొచ్చినట్లే, ప్రపంచమంతా వైకల్యాన్ని వెక్కిరిస్తూ కుంటిది, గుడ్డి అని హేళన చేసినా పంటి బిగువతో భరించవచ్చు. భర్త ఎప్పుడు ఏది సవ్యంగా జరగదు. అసలు ఈ కుంటిమేళాన్ని ఎందుకు అంటించుకున్నానో,!

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

అర్థం కావడం లేదంటూ ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తే జీర్ణించుకోవడం కష్టం. అక్కడ ఆమె ఆత్మ అభిమానానికాక ప్రేమనీ, పెళ్లి నిర్ణయాన్నీ తప్పుపట్టి ఆమె రాక జీవితాన్ని అంధకారం చేసిందనే భర్త భావనలు ఆ కాపురాన్ని కొనసాగించనీయదు. చాల్లే ఆపు నీకున్న లోపమే కాకుండా సమర్థించుకుంటున్నావా? భార్యగా నేను కోరుకున్నట్లు ఉండాలనుకోవడం తప్పు? పైగా అన్ని ఉన్నట్లు ఎదిరించి మాట్లాడుతున్నావెందుకు? అంటూ విహారిలా చెయ్యెత్తి పురుషాహంకారాన్ని చూపితే స్త్రీత్వం సహించదు.

భార్యంటే తన పనులు చేయాలని శాసించే భర్త ఆమె వైకల్యాన్ని పట్టించుకోని దర్పాన్ని చూపితే ఏ భార్య తట్టుకోలేదు. అందులోనూ వైకల్యంతో పాటు భార్య సాధ్యసాధ్యాలను పెళ్లి మునిపే తెలిసి ప్రేమించిన వ్యక్తి హృదయాన్ని గాయపరిస్తే అక్కడి బంధం బీటలు వారినట్లే. మగవాడు అందులోనూ అన్నీ సవ్యంగా ఉన్నవాడు మరో పెళ్లో లేక సహజీవనాన్నో విహారిలా పొందగలడు. కానీ వైకల్యం ఉన్న స్త్రీ, అందులోనూ ఒక బిడ్డని కన్నా స్వప్న వంటి ఆడది ఆ ధైర్యం చేయలేదు. అన్నీ తెలిసి చేసుకున్న పెళ్లే పేటాకులు అయినప్పుడు మరో మగాడిని జీవితంలోని ఆహ్వానించి మరెన్నో పరాభవాలను తెచ్చుకోవాలి అనుకోలేదు. అండగా ఉంటానని భాష చేసిన తోడు దూరమై బిడ్డ జీవితాన్ని తీర్చిదిద్దే యత్నంలో ఆమె మరింతగా కష్టపడాల్సి వస్తుందనే వాస్తవాన్ని చర్చించారు. వైకల్య సమస్యకు కుటుంబ విచ్ఛిన్నం సమస్యతోడై పిల్లల పెంపకాల పట్ల ఆ స్త్రీ పడే యాతనకు ప్రశ్నలే గాని సమాధానాలు దొరకవు. ఆధినికకాలంలో ఆమెకు ఆధారం దొరికి సంపాదన ఉన్న మానసికంగా ఒక కృంగబాటు తప్పనిదవుతుంది. ఆ సమయంలోనే ఆమెకు సంబంధించిన మిత్రులు, బంధువులు అండగా నిలవాల్సి వస్తుంది. ఏ అవకాశం లేనివారైతే అప్పుడు ఆ సమస్యలు ఆ స్త్రీవే అవుతాయి. అలాగే కడుపున పుట్టిన బిడ్డలు తల్లిని అర్థం చేసుకోగలగాలి. ఆమె నిర్ణయాన్ని ఆత్మవభిమానాన్ని గౌరవించాలి. లేదంటే అవస్థల పాలయ్యేది ఆ వికలాంగురాలే. ఉన్న సమస్యలకు మరికొన్ని తోడైనప్పుడు ఒక స్త్రీగా వాటిని అధికమించడం అంత తేలికైనది కాదు. ఇటువంటి ఆమె వేదనలకు కారణం భర్త స్థానంలోని ఆ వ్యక్తులేనన్న ఉద్దేశ్యాన్ని వెల్లడి చేయడం ఎక్కడ అంతర్భాగమైంది.

వైకల్యం ఉన్నవారిని పెళ్లి చేసుకోవాలన్న ఆలోచనలోనే సంస్కరణ భావాలు న్నాయి. వాటిని అభినందించాలి. కాకుంటే ఆదర్శాన్ని మాటల్లో కాకుండా చేతులకు తెచ్చినప్పుడు భార్య స్థానంలోని ఆ స్త్రీ అన్ని విధాలా అర్థం

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

చేసుకోవాలి. ఆమె అభిమానాన్ని కించపరిచేలా నడుకోకూడదు. కొందరు డబ్బుని ఆశించి, కొందరు సమాజంచే గొప్ప అనిపించుకోవాని. భార్య సంపాదనపై ఆశపడి ఇలా ఎందరో పెళ్లిముసుగును వేస్తున్న రోజులువి. భర్త తిట్టిన, కొట్టినా భరించే భార్య తన లోపాన్ని పదే పదే ఎత్తిచూపితే ఆ భర్తలో మరో మనిషి ఉన్నాడని అర్థం. అప్పుడు అతడిని ఆమె భరించాలి అనుకోదు. ఆత్మస్థైర్యంతో అంతవరకూ ఎన్నో సాధించిన స్త్రీ కొన్ని పనులను ఇతరుల్లా చేయలేకందని అనుకోవడంలో అర్థంలేదు. ఆమెకు సహకరించడం కూడా భర్త బాధ్యత. ఆదర్శాన్ని చూపిన వ్యక్తి కొంత సహనాన్ని చూపితే. అండగా నిలబడాన్ని ఆనందంగా అంగీకరించి కొనసాగిస్తే లోటుండదు. అనుకున్నది ఆచరణలోనికి పెట్టినప్పుడు ఎదురయ్యే సర్దుబాట్లు అతడు చేసుకోవలసినవి ఆ పరిస్థితికి ఆమె వైకల్యాన్ని జతపరిచి వ్యవహరించకూడదు. విశాల హృదయం ఎప్పటికీ ఎన్నటికీ కుంచించుకుపోకుండా చూసుకోగలగాలి. వికలాంగులను పెళ్లాడి ఆనందంగా జీవిస్తూ వారికి జీవితంన్ని అందిస్తూ సాగించే పయనం ఒక ఆత్మ సంతృప్తితో ఉండాలి. యువకులైన భర్తలకు ఈ విధమైన సందేశాన్ని ఆలోచనగా అందిస్తూ అలా లేనప్పుడు వైకల్యం ఉన్న స్త్రీ వెతలు ఎలాంటివో తెలిపే యత్నంలో భిన్న కోణాలను నిశితంగా గమనించారని తెలుసుకున్నాను. ఆదర్శాన్ని ప్రశ్నిస్తూనే చిరు వ్యక్తిత్వ లోపాలు భార్యస్థానంలోని దివ్యాంగురాలైన స్త్రీని నొప్పించకూడదన్న పాఠాన్ని అంతర్గతం చేశారనిపించింది.

### 3.ఉపయుక్త గ్రంథసూచి :

ఎల్లయ్య,వేముల, సంపంగి, శంకర్. సం. అవిటి కథలు. 2013.

నాగయ్య,జి. తెలుగు సాహిత్య సమీక్ష, నవ్య పరిశోధక ప్రచురణలు, 2021.

నారాయణ రెడ్డి, సి.ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు ప్రయోగములు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ,2017.

నాగరాజు, అసిలేటి.హరీష్ కుమార్, చిక్క. మేము సైతం. సం. చందు పబ్లికేషన్స్,విజయవాడ, 2017. రమాపతిరావు, అక్కిరాజు.సం. తొలి మలితరం తెలుగు కథలు, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్,గుంటూరు,2018.